పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలి

రుద్రూర్‌లో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, చందూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- గ్రామాల్లో జోరుగా కొనసాగుతున్న ప్రచారం
- కారు గుర్తుకు ఓటు వేసి పోచారాన్ని గెలిపించాలని అభ్యర్థన

రుద్రూర్/బాన్సువాడ రూరల్/నస్రుల్లాబాద్/కోటగిరి/వర్ని/చందూర్, నవంబర్ 16 : కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి అన్నారు. రుద్రూర్ మండలంకేంద్రం, సులేమాన్ నగర్‌లో గురువారం ఇంటింట ప్రచారంలో సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కారు గుర్తుకు ఓటు వేసి పోచారాన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని గ్రామస్తులకు పోచారం సురేందర్‌రెడ్డి వివరించారు. మళ్లీ ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని పోచారం శ్రీనివాసరెడ్డి మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఓటర్లు ఇతర పార్టీల మాటలు వినకుండా అభివృద్ధికి పట్టం కట్టాలని వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నారోజి గంగారాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్, కార్యదర్శి బాలరాజు, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, సర్పంచ్ ఖాదర్, గ్రామాధ్యక్షుడు గంగారాం, పత్తి నవీన్, అడప నవీన్, సుభానీ, రమేశ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సంగయ్య, కోఆప్షన్ సభ్యుడు మస్తాన్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సోమేశ్వర్‌లో ప్రచారం చేస్తున్న రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి

బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం బాన్సువాడ రూరల్ మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కారుగుర్తుకు ఓటు వేసి పోచారాన్ని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. సోమేశ్వర్ గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ, జడ్పీటీసీలు దొడ్ల నీరజ, పద్మ, ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింహులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌నాయక్, రాజేశ్వర్ గౌడ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, బుడ్మి సొసైటీ మాజీ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, నాయకులు నారాయణరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటరమణ, భూనేకర్ ప్రకాశ్, సాయిలు యాదవ్, బండి పండరి, శ్రీనివాసరెడ్డి, దేవేందర్ రెడ్డి, సయ్యద్ జలీల్, మన్నెచిన్న సాయిలు, హన్మాండ్లు, భూషణ్, మొగులయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నస్రుల్లాబాద్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నస్రుల్లాబాద్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, ఎంపీపీ విఠల్, గ్రామ అధ్యక్షుడు మల్లేశ్, ఆయా గ్రామా సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. కోటగిరిలో మైనార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్ని, చందూర్ మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి జోరుగా ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోటగిరిలో ప్రచారం చేస్తున్న మైనార్టీ నాయకులు

వడ్డేపల్లిలో గడప గడపకూ తిరిగి ప్రచారం చేస్తున్న యువకులు

మేమంతా పోచారం వెంటే..

- సంపూర్ణ మద్దతు తెలిపిన కొయ్యగుట్ట కాలనీ వాసులు

డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డిని కలిసిన కొయ్యగుట్ట కాలనీ వాసులు

బాన్సువాడ టౌన్, నవంబర్ 16: బీఆర్ఎస్ పార్టీ, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికే తాము మద్దతు ఇస్తామని కొయ్యగుట్ట కాలనీ వాసులు తెలిపారు. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి స్వగృహంలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డిని కొయ్యగుట్ట కాలనీ వాసులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాట్లాడుతూ.. పదేండ్ల కాలంలో బాన్సువాడ పరిధిలో జరిగిన అభివృద్ధి మరే ఇతర నియోజకవర్గాల్లో జరగలేదన్నారు. సీఎం కేసీఆర్ సహాయ సహకారాలతో స్పీకర్ పోచారం మునుపెన్నడూ లేనివిధంగా బాన్సువాడ పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దారని తెలిపారు. అలాంటి నాయకుడికి అండగా నిలవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. బాన్సువాడ సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పిట్ల శ్రీధర్, బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామారావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి

బాన్సువాడ టౌన్, నవంబర్ 16 : రాష్ట్రంలోనే బాన్సువాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి అన్నారు. బాన్సువాడలోని 3, 4వ వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా డీసీసీబీ చైర్మన్ స్థానిక నాయకులతో కలిసి గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరోమరు బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. డీసీసీబీ చైర్మన్ ఇంటికి రావడంతో వార్డులో ప్రజలు ఆనందంతో స్వాగతం పలికారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎజాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు, కోఆప్షన్ సభ్యుడు బాబా, తారా, స్థానిక కౌన్సిలర్లు రుక్మిణి, హకీం, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, రహీం, ఇసాక్, కుమ్మరి శివ తదితరులు పాల్గొన్నారు.

అండగా నిలబడడం ఆనందంగా ఉంది

బీఆర్ఎస్ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి మద్దతుగా బాన్సువాడలోని పలు వార్డుల్లో ఎంఐఎం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాన్సువాడను అభివృద్ధి చేస్తున్న పోచారానికి అండగా నిలబడడం ఆనందంగా ఉందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. ఎంఐఎం బాన్సువాడ ఇన్‌చార్జి సయీద్, నాయకులు ఇలియాస్, లతీఫ్, ఫజీల్, సాజీద్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ పట్టణంలోని సామిల్‌లో కట్టెలు కోస్తూ ప్రచారం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి

పోచారానికి మద్దతుగా బాన్సువాడలో ప్రచారం చేస్తున్న ఎంఐఎం నాయకులు